ఈనాడు
epaper.eenadu.net

# ఎయిమ్స్‌లో నిర్మాణ పనులు వేగవంతం చేయాలి: డీకే అరుణ

బీబీనగర్, న్యూస్‌టుడే: బీబీనగర్ ఎయిమ్స్‌లో నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తిచేసి ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని ఎయిమ్స్ బోర్డు మెంబర్, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సూచించారు. సోమవారం ఎయిమ్స్‌ను సందర్శించిన డీకే అరుణ, పనుల పురోగతిపై ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమిత అగర్వాల్, అకడమిక్ డీన్ నితిన్ అశోక్‌జాన్, సూపరింటెండెంట్ మహేశ్వర్ లక్కిరెడ్డితో కలిసి సమీక్షించారు. పనుల పురోగతి, అందిస్తున్న సేవలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డీకే అరుణకు వివరించారు. ఓపీ సేవలు, పరీక్షలు, పీజీ, యూజీ వైద్య విద్యార్థుల హాస్టల్ టవర్స్ నిర్మాణం, ఆడిటోరియం, ల్యాబ్స్, ఎమర్జెన్సీ బిల్డింగ్‌ల పనులు ప్రణాళికబద్ధంగా పూర్తి చేయాలన్నారు. సమావేశం అనంతరం డీకే అరుణను అమిత అగర్వాల్ శాలువాతో సన్మానించారు. అంతకుముందు అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ఆవరణలో మొక్కలు నాటారు.



బీబీనగర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ఆవరణలో మొక్క నాటుతున్న డీకే అరుణ

Date : 06/01/2026 EditionName : TELANGANA( YADADRI BHUVANAGIRI ) PageNo : 03

సాక్షి

# పూర్తిస్థాయిలో వైద్యం అందించాలి

- ఎయిమ్స్ బోర్డు మెంబర్, ఎంపీ డీకే అరుణ



ఎయిమ్స్ డైరెక్టర్ అమిత అగర్వాల్‌తో చర్చిస్తున్న డీకే అరుణ, మెడికల్ సూపరింటెండెంట్ మహేశ్వర్‌రెడ్డి

సాక్షి, యాదాద్రి : ఎయిమ్స్‌లో పూర్తిస్థాయిలో వైద్యసేవలు త్వరితగతిన అందించాలని ఎయిమ్స్ బోర్డు మెంబర్, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ కోరారు. సోమవారం బీబీనగర్ మండల పరిధిలోని ఎయిమ్స్‌ను ఆమె సందర్శించారు. అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమిత అగర్వాల్, ఎయిమ్స్ అకడమిక్ డీన్ నితిన్ అశోక్ జాన్, ఎయిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ మహేశ్వర్‌రెడ్డి లక్కిరెడ్డిలతో సమావేశమయ్యారు. ఎయిమ్స్‌లో జరుగుతున్న పనుల పురోగతి, అందిస్తున్న సేవలను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమిత అగర్వాల్ వివరించారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ ఎయిమ్స్‌లో కొనసాగుతున్న భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. ఎయిమ్స్‌లో అందిస్తున్న ఓపీ సేవలు, టెస్టుల ప్రోగ్రెస్, పీజీ, యూజీ వైద్య విద్యార్థుల హాస్టల్ టవర్స్ నిర్మాణం, ఆడిటోరియం , వివిధ విభాగాల లాబ్స్, ఎమర్జెన్సీ బిల్డింగ్‌ల పనులు ప్రణాళికబద్ధంగా టైం డెడ్‌లైన్ పెట్టుకొని పూర్తిచేసేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. అనంతరం అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు.